శంకుస్థాపనకే పరిమితం

- చొల్లేరు-జమ్మాపురం బీటీరోడ్డు నిర్మాణానికి రూ.1.50కోట్లు మంజూరు
- ఏడాది క్రితం శంకుస్థాపన చేసినా నేటికీ మొదలుకాని పనులు
- ప్రజలకు తప్పని ఇబ్బందులు


చొల్లేరు-జమ్మాపురం మధ్య ఉన్న మట్టి రోడ్డు


బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న గొంగిడి సునీత (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు-జమ్మాపురం గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. చొల్లేరు నుంచి జమ్మాపురం గ్రామం వరకు సుమారు 1.8 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.1.50కోట్లు మంజూరు చేసింది. దీంతో గత ఏడాది సెప్టెంబర్‌లో అప్పటి ప్రభుత్వ విప్ గొంగిడి సునిత బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ నేటికీ ఆ పనులు మొదలు కాలేదు. పనులు ప్రారంభించడంలో అధికారులు , పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

మట్టి రోడ్డే దిక్కు..

మండలంలోని చొల్లేరు-జమ్మాపురం గ్రామాల మధ్య రాకపోకలు సాగించేందుకు ఇప్పటికీ మట్టి రోడ్డే దిక్కు. గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైన మట్టి రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉంటుందని పలువురు వాపోతున్నారు. అయితే ఈ రోడ్డును బీటీగా మార్చితే చొల్లేరు, మల్లిగూడెం, మహబూబ్‌పేటతో పాటుగా చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రయాణికులు నిత్యం జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లడానికి ఇబ్బందులు తొలగుతాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి త్వరితగతిన బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. రోడ్డు పనులకు అప్పటి ప్రభుత్వ విప్ శంకుస్థాపన కూడా చేశారు. ప్రభుత్వం మారాక పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారు. వెంటనే బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నాం.

– తోటకూరి బీరయ్య, మాజీ సర్పంచ్, చొల్లేరు

నిర్లక్ష్యం చేయొద్దు



చొల్లేరు-జమ్మాపురం బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దు. రోడ్డు పనులకు నిధులు మంజూరై, ప్రొసిడింగ్స్ వచ్చిన నిర్మాణాలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న మట్టిరోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బీటీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నాం.

– తోటకూరి అనురాధ, మాజీ జెడ్పీటీసీ, చొల్లేరు

డీఏ బకాయిలు విడుదల చేయాలి: ఉద్యోగ జేఏసీ


మాట్లాడుతున్న మందడి ఉపేందర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : డీఏ బకాయిలను విడుదల చేయాలని టీజీఓల సంఘం రాష్ట్ర కోశాధికారి, జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం టీజీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన యాదాద్రి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డులు వర్తింపజేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు జగమ్మ హన్ ప్రసాద్ మాట్లాడుతూ.. గెజిటెడ్ అధికారులకు సంబంధించి వాహన బిల్లులు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారుల అందరికీ నెలరోజుల వేతనాన్ని ప్రభుత్వం చెల్లించాలన్నారు. అనంతరం ఎజాజ్ అలీ ఖాన్, శ్రీకాంత్ రెడ్డిలను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అసోసియేట్ జిల్లా అధ్యక్షురాలు కవిత ఉపాధ్యకురాలు అంబిక తదితరులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యం


జనంపల్లి గురుకుల పాఠశాల గేట్ వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు

రామన్నపేట : గురుకులాల విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగబాలు అన్నారు. బుధవారం జనంపల్లి గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులను లోపలికి అనుమతించ లేదు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హేమలతను అనుమతి కోరినా నిరాకరించడంతో పాఠశాల గేట్ వద్ద ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిర్వహణలో లోపాలు ఉన్నందునే లోపలికి అనుమతించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశం, వెంకటేశం, జాల అమరేందర్‌రెడ్డి, శ్రీధర్, వలమల్ల సూర్యప్రకాష్, రమేష్, చేతన్, సాయి, కల్యాణ్, నరేందర్, నల్ల సైదులు, చింటు, గణేష్, వలమల్ల ఆనందం, శ్రవన్ ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


యాదగిరిగుట్ట: బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న పడాల శ్రీనివాస్


భూదాన్‌పోచంపల్లి : బైక్ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పడాల శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, నాయకులు ఆకుల చంద్రమౌళి, జెల్లా భాను, బండారపు మల్లేష్, దొమ్మాట ప్రభాకర్, నల్ల వాసుదేవ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బుచ్చిబాబు, మందోజు నరేష్, సుడుగు రాజిరెడ్డి, బోనగిరి శ్యామ్ సుందర్, గౌలికర్ జవహర్, మిట్ట వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

భూదాన్‌పోచంపల్లి : ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి మల్లేశం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, వృద్ధులకు పింఛన్ల పెంపు పథకాలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, కొంతం శంకర్‌గౌడ్, బస్వయ్య, వెంకటేశ్, తోటకూర మనీష్, శివసాయి, కల్యాణ్, నవీన్, మశ్చేందర్, కృష్ణారెడ్డి, నవీన్, నర్సింహ, రాజు, జంగయ్య, విజయ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే 'సీఎం కప్'


మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి యాదయ్య


యాదగిరిగుట్ట రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నవీన్ కుమార్

యాదగిరిగుట్ట రూరల్: క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నవీన్ కుమార్ తెలిపారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఫిజికల్ డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులతో కలిసి సీఎం కప్ నిర్వాహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7,8 వ తేదీల్లో గ్రామీణ స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించాలన్నారు. గెలుపొందిన వారికి మండల స్థాయిలో ఈ నెల 10వ తేదీన యాదగిరిగుట్టలోని గోశాల వద్ద పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయి విజేతలను జిల్లా స్థాయికి పంపిస్తామన్నారు. క్రీడాకారులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ రమేష్, ఎంఈఓ శరత్ యామిని, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

మోత్కూరు : సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని మోత్కూరు మండల ప్రత్యేకాధికారి బి.యాదయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్పు క్రీడా పోటీలపై అధికారులు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ స్థాయిలో పోటీలు నిర్వహించాలన్నారు. క్రీడా పోటీలలో యువతీ యువకులు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు మోత్కూరు జెడ్పీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.వెంకటరమణ సెల్ నంబర్ 9789522624ను సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీఓ డి.బాలాజీ, తహసీల్దార్ డి.రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ యాదయ్య, వెంకటరమణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

7నుంచి సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలు

ఆత్మకూరు(ఎం): సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ రాములు నాయక్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలను గ్రామీణ స్థాయిలో ఈ నెల 7,8తేదీల్లో, మండల స్థాయిలో 10,12తేదీల్లో, జిల్లా స్థాయిలో 16, 21తేదీల్లో, రాష్ట్ర స్థాయిలో 27, జనవరి 02న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, పీటీ జెట్ట రవీందర్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల కమిటీల ఎన్నిక


భార్గవ్, చౌటుప్పల్


సంతోష్, రామన్నపేట


బుగ్గ శ్రీనివాస్, మోటకొండూర్


సందీప్ రెడ్డి, అడ్డగూడూరు


ఎరసానిపల్లి సందీప్, మోత్కూరు


శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, బొమ్మలరామారం

చౌటుప్పల్ రూరల్: యూత్ కాంగ్రెస్ పదవుల కోసం ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఓటింగ్ ఫలితాలను బుధవారం ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడిగా ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన రాచకొండ భార్గవ్ ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మోటకొండూర్: యూత్ కాంగ్రెస్ పార్టీ పదవులకు ఆ పార్టీ ఇటీవల నిర్వహించిన ఓటింగ్ ఫలితాలను బుధవారం విడుదల చేశారు. మోటకొండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బుగ్గ శ్రీనివాస్ 1106 ఓట్లతో విజయం సాధించారు. తన ఎన్నికకు సహకరించిన వారికి శ్రీనివాస్ కతజ్ఞతలు తెలిపారు.

రామన్నపేట: యూత్ కాంగ్రెస్ మండల కమిటీని బుధవారం ప్రకటించారు. అధ్యక్షుడిగా రామన్నపేట పట్టణానికి చెందిన బట్టె సంతోష్, ఉపాధ్యక్షులుగా కందగట్ల రాహుల్, కల్లూరి శివ, కేస సాయికుమార్, ప్రధానకార్యదర్శిగా బాలగోని శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

అడ్డగూడూరు : యూత్ కాంగ్రెస్ పదవుల కోసం ఇటీవల ఆ పార్టీ ఆన్‌లైన్ నిర్వహించిన ఓటింగ్ ఫలితాలను బుధవారం ప్రకటించారు. మండల కేంద్రానికి చెందిన బైరెడ్డి సందీప్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బొమ్మలరామారం: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగినేనిపల్లి గ్రామానికి చెందిన రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిలకు మండల యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మోత్కూరు : యూత్ కాంగ్రెస్ పార్టీ పదవులకు ఆ పార్టీ ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఓటింగ్ ఫలితాలను బుధవారం విడుదల చేశారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎరసానిపల్లి సందీప్ ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎ సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న కు కృతజ్ఞతలు తెలిపారు.

దాడులపై ఐక్యరాజ్యసమితి స్పందించాలి


భువనగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ కుల, హిందూ సంఘాల నాయకులు

భువనగిరి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల ఐక్యరాజ్య సమితి స్పందించాలని హిందూ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ కోరారు. ఈమేరకు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం హిందువులకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఆదేశ తాత్కాలిక ప్రభుత్వంపై యూఎన్ఓ పాటు భారత ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. భారత్‌దేశంలో ఉన్న హిందువులంతా బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రకాష్, హిందూ ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కాలేరు లక్ష్మణ్, విశ్వరూప, చెన్న మహేష్, చింత బాలయ్య, ఉపేందర్ గురుస్వాములు, భానుప్రసాద్, తాడెం పాండు, పాశం భాస్కర్, చందా మహేందర్ గుప్తా, రత్నపురం బలరాం, పోలా శ్రీనివాస్, పోత్నక్ రాఘవేందర్, రవీందర్, లావణ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహాసభలను జయప్రదం చేయాలి

ఆలేరురూరల్ : చౌటుప్పల్ పట్టణంలో ఈ నెల 15,16,17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆలేరు పట్టణ కేంద్రలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సూదగాని సత్యరాజయ్య, పాల్, తులసయ్య, గణేష్, శంకరయ్య, భాస్కర్, అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

చౌటుప్పల్ : మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ట్రాఫిక్ సీఐ ఆంజనేయులు అన్నారు. స్థానిక శ్రీచైతన్య స్కూల్‌లో బుధవారం సేవ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సతీష్, ప్రిన్సిపల శ్వేత, పీఈటీ అయోధ్య, డీన్ దుర్గాప్రసాద్, ఏఓ గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు

వలిగొండ : ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం మత్స్యగిరి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి, మోహనబాబు, ధర్మ కర్తలు , బండి రమేష్ ,కందుల శ్రీను ఈతప రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌కు భవనం కేటాయించాలని వినతి

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రెస్‌క్లబ్ కోసం అనువైన భవనాన్ని కేటాయించాలని కోరుతూ జర్నలిస్టు ప్రతినిధులు బుధవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ప్రెస్‌క్లబ్‌కు సొంతంగా భవనం లేకపోవడంతో జర్నలిస్టులకు వృత్తిపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరం పక్కన ఉన్న భవనాన్ని ప్రెస్‌క్లబ్‌కు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సామిడి రాఘవరెడ్డి, ముత్యాల హన్మంతరెడ్డి, దోనూరి రాంరెడ్డి, దొడ్డి రాములు, కొత్తోజు కుమార్, తెంబరేణి రవీందర్, ఎరసాని సతీష్, దోనూరి జగన్‌రెడ్డి, శ్యామ్, శ్రావణ్, స్వామినాథం, లింగస్వామి, గణేష్, మల్లేష్, కృష్ణ, లింగానాయక్, మహేష్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడి.. మహిళకు గాయాలు

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన ఎల్లంకి పుష్పమ్మ బుధవారం ఉదయం ఇంటి బయట పనులు చేసుకుంటుండగా కుక్కలు ఆమెపై దాడి చేశాయి. ఆమె కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సౌండ్ బాక్స్ అందజేత

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలకు భువనగిరి రోటరీ క్లబ్‌కు చెందిన డాక్టర్ తిరునగరి రంగయ్య సమకూర్చిన సౌండ్‌బాక్స్‌ను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, హనీఫ్, ప్రకాశ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, నర్సింహ రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ముక్కెర్ల నర్సయ్యకు నివాళి

మోత్కూరు : మోత్కూరు మండలం దత్తప్పగూడెం మాజీ సర్పంచ్ ముక్కెర్ల నర్సయ్య (72) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. నర్సయ్య మృతదేహాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, గుండగోని రామచంద్రు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఆకవరం లక్ష్మణాచారి ఉన్నారు. అదేవిధంగా నర్సయ్య మృతదేహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి నాయకులు కొండా సోంమల్లు, గజ్జి మల్లేష్, విష్ణుమూర్తి, బండి వెంకటేష్, రాములు, భాస్కర్, ముత్యాలు, సైదులు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, ఎస్.కె.సాజిద్, రాయప్ప, గుండు యాదగిరి నివాళులర్పించారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి

వలిగొండ : ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి సాధించొచ్చని చౌటుప్పల్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి కవిత అన్నారు. బుధవారం మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో మహిళా రైతు పకీరు పద్మ సాగు చేసిన ఆయిల్ పామ్ తోటను పరిశీలించారు. కార్యక్రమంలో ఉద్యానవన, వ్యవసాయ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుంటాం

రామన్నపేట : సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుంటామని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం రామన్నపేటలో జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ నాయకులు ఎర్ర రమేష్, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, రామచంద్రం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక


కైలాస్ రెడ్డిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్వేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన శ్రీచైతన్య స్కూల్‌లో విద్యార్థి చింతల కైలాస్‌రెడ్డి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ముస్కు వధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో ఇటీవల జరిగిన క్రికెట్ పోటీలలో కైలాస్‌రెడ్డి అండర్-17 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కైలాస్‌ను బుధవారం శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత అభినందించారు.

పాల శీతలీకరణ కేంద్రం పరిశీలన

మోత్కూరు : మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రాన్ని బుధవారం మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి తనిఖీ చేశారు. పాల నాణ్యతను , రోజువారి పాల సేకరణ, పంపిణీ రిజిష్టర్లను పరిశీలించారు. ఆయన వెంట మేనేజర్ ఉమామహేశ్వరం, సూపర్‌వైజర్లు జె.శ్రీనివాస్, బి.చంద్రయ్య, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

భువనగిరి : పట్టణంలోని శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిత రాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు అధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజను నిర్వహించారు. అనంతరం హరికిషన్ గురుస్వామి, స్వామి,పుష్పలత దంపతుల ను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, ఘటా ని, రాములు, సోమన్న, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన అయ్యప్ప విగ్రహాన్ని మండల కేంద్రంలోని పురవీధుల్లో తిప్పి గ్రామ పెద్ద చెరువులో పంభారట్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్నిదానం గురుస్వామి భాస్కరుణి రఘునాథ రాజు, వీరమల్లు నాగరాజు తాంత్రి, బచ్చ శ్రీశైలం, కసపర్తి నాగేశ్వర్‌రావు, పాండు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మందుల సామేల్


సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

మోత్కూరు : ఎమ్మెల్యేగా పదవి చేపటి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కప్పి సన్మానించారు.

రోగులకు పండ్లు పంపిణీ

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ మెంబర్ సముద్రాల శ్రీనివాస్, సంఘం నాయకులు కస్తూరి కిష్టయ్య, సముద్రాల రవి, చొల్లేటి కనుక భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఆటోల బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్ సామల శోభన్ బాబు, ఉపేందర్, ఎడ్ల నరేష్, కొత్త కష్ణ, మల్రి శివ, నాగరాజు, రమేష్, మాటూరి శ్రీను, ఎండీ చాంద్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని జయించాలి

మోత్కూరు : విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలని జిల్లా మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ప్రీతిస్వరూప్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘీక, సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో మానసిక వికాసంపై విద్యార్థులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శారద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సత్యం, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటస్వామి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌లు, సేఫ్టీ మోకులు ఇవ్వాలి

రామన్నపేట : గీత కార్మికులకు బైక్‌తోపాటు సేఫ్టీ మోకులు ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం అమ్మ తవనంలో జరిగిన కేజీకేఎస్ మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పులి భిక్షం, కూనూరు మల్లేశం, లగ్గాల స్వామి, మునుకుంట్ల లెనిన్, పలుసం కిష్టయ్య, పబ్బు వెంకన్న, సుందర్, గంగాధర్, శంకరయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం. లక్ష్మారెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఎం. అంజయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్, కె. సంధ్యారాణి, కోశాధికారిగా శంభులింగారెడ్డి, కార్యవర్గసభ్యులుగా కేవీబీ మేరీ, మనోహర్, షాహేదాఉన్నిసా బేగం, లలితకుమారి, జగదీశ్, అడిట్ కన్వీనర్‌గా నర్సయ్య, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్‌గా శ్రీనివాస్‌కుమార్, సోషల్‌మీడియా కన్వీనర్‌గా శ్రీనివాసులు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా కళావతి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడిగా యల్లయ్య ఎన్నికయ్యారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

మోత్కూరు : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు బుధవారం నిర్వహించిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(న్యాస్) పరీక్షా కేంద్రాలను సర్వ శిక్ష అభియాన్ జాయింట్ డైరెక్టర్ పి.రాజు పరిశీలించారు. శాంపిల్ సర్వేలో పట్టణంలోని గాంధీనగర్, ఎంపీపీఎస్ మోత్కూరు అంగడీబజార్, అక్షర హైస్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట రాష్ట్ర జీఈసీఓ అజారి శిరీష, జిల్లా జీఈసీవో సి.హెచ్.రాధ, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ పెంచాలి

చౌటుప్పల్ : దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలని డిమాండ్ చూస్తూ వికలాంగుల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వరూపాంగ ప్రకాష్, తుంగ భూపాల్‌రెడ్డి, సంజీవ శంకర్, స్వామి, లలిత, శ్యాంసుందర్, వెంకట్‌రెడ్డి, శివయ్య, యాదగిరి, యాదమ్మ, యాదయ్య, మహేష్, నర్సింహ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలని ధర్నా


డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎదుట ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

భువనగిరిటౌన్ : అసెంబ్లీ ఎన్నికల ముందు ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు లబ్ధిదారులు బుధవారం సింగన్నగూడెంలో నిర్మించిన డబుల్ బెడ్ ఇళ్ల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారో శంకరమ్మ చెప్పాలి

మోత్కూరు: తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారో చెప్పాలని శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో శంకరమ్మకు సముచిత స్థానం కల్పించామన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సభకు హాజరు కాకుండా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మలిదశ అమర వీరులందరినీ అవమానించారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మల్లేష్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు, నాయకులు పానుగుల్ల విష్ణుమూర్తి, చాగోని సత్యం గౌడ్, కొణతం మహేందర్‌రెడ్డి, బందెల శ్రీను, డాక్టర్ చంద్రమౌళి, మొరిగాల శ్రీను పలువురు నాయకలుఉ పాల్గొన్నారు.